చిరుత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి మడకశిర

మండల పరిధిలోని మెళవాయి కొండ ప్రాంతంలోని పొలంలో చిరుత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మృతిచెందిన చిరుతను గమనించిన రైతులు అటవీశాఖాధికారులకు సమాచారం అందించారు. చిరుత మృతికి కారణాలు తెలపాల్సిన ఫారెస్ట్ అధికారులు సుమారు 12 గంటలు గడిచిన స్పందించలేదు. చిరుత మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషప్రయోగం జరిగిందా , వేటగాళ్ల బారిన పడిందా, లేక అనారోగ్యంతో మృతిచెందిందా అన్న సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులు ఇంతవరకు బహిర్గత పరచకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పొలంలో మృతిచెందిన చిరుత

ఉమ్మడి జిల్లాలో జోరుగా

'పందెం' సర్వేలు

రాజకీయపార్టీలే కాదు... పందేల కోసమూ సర్వేలు

హీటెక్కుతున్న జిల్లా రాజకీయం

'డబ్బులు ఊరికే రావు' అన్న నానుడి ఇటీవలి కాలంలో పెద్దఎత్తున ప్రచారంలోనున్న విషయం తెలిసిందే. ఆయాచితంగా పందేలు కాయడంతోనే డబ్బులు రావని భావించారో ఏమో కొంత మంది పందేలు కాయడానికి సైతం సర్వేలు నిర్వహిస్తుండటం విస్మయం కలిగిస్తోంది. దీని ఆధారంగా వచ్చే ఎన్నికల్లో పందేలు కాయడానికి సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గత ఎన్నికల సమయంలోనూ ఇదే రకమైన ఎత్తుగడతో కొన్ని కోట్ల రూపాయలు దక్కించుకున్నారు. దీంతో వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పందెం కాసే అతి పెద్ద వాళ్లు కూడా ముందుగానే పెట్టుబడి కింద సర్వేలు సొంతంగా నిర్వహించుకునే పనిలోనున్నారు. దీనికయ్యే ఖర్చును కూడా సొంతంగా భరించి, ఏ నియోజకవర్గంలో ఏ రకంగా ఉందన్నది తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఏ తరగతి ప్రజలు ఏమనుకుంటున్నారన్నది సర్వేల ద్వారా విశ్లేషించుకునే పనిలోనున్నారు. అదే విధంగా కులాల వారీగానూ సర్వేలను సేకరిస్తున్నారు. అన్ని విధాలుగా సర్వేలు నిరంతరంగా నిర్వహించుకుంటూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా తాము పందేలకు సిద్ధమయ్యే విధంగా పావులు కదుపుతుండటం గమనార్హం. క్రికెట్ బెట్టింగులాగానే జట్టు గెలుపోటములు మొదలుకుని బంతికి ఎన్ని పరుగులు ఇలా అన్నింటిపైనా పందేలు కాయడం చూస్తుంటాం. ఇక్కడ కూడా వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని సీట్లలో అధికారంలోకి వస్తుంది మొదలుకుని ఏ అభ్యర్థికి ఎంత మెజార్టీ వస్తుంది ఇలా అన్ని రకాల పందేలు కాసేందుకు ఈ సర్వేలు నిర్వహించుకుంటున్నారు. రాజకీయ పార్టీలతో సమానంగా బెట్టింగ్‌రాయుళ్లు సిద్ధమవుతున్నారు. ఇలా ఉంటే ఆయా రాజకీయపార్టీలు కూడా నిరంతరాయంగా సర్వేలు నిర్వహిస్తున్నాయి. కొన్ని ఆన్‌లైన్‌లో అభిప్రాయ సేకరణ చేస్తుండగా, కొంత మంది క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ సర్వేలు ముమ్మరం చేశాయి. ఇందు కోసం ప్రత్యేకంగా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఆయా సంస్థలు క్షేత్ర స్థాయికెళ్లి అన్ని రకాలా వివరాలను సేకరిస్తున్నాయి. అందులో అభ్యర్థులు, ఆయా రాజకీపార్టీల పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారన్న అన్ని రకాల వివరాలను సేకరించి విశ్లేషించుకుంటున్నాయి. తద్వారా ప్రతికూలంగా ఉన్నట్టు గుర్తించిన వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు ఏ రకమైన చర్యలు చేపట్టాలన్న దానిపై దృష్టి సారించాయి. తమకు అనుకూలంగా ఉంటే పరోక్షంగా ఇతరుల ద్వారా బయటకు లీకులిచ్చి సానుకూల వాతావరణాన్ని మరింత పెంచుకునే పనిని చేపడుతున్నాయి. ఇక ఒక సంస్థ అయితే ఖచ్చితత్వం వస్తుందో...రాదోనన్న భయంతో మూడు, నాలుగు సంస్థలతో వేర్వేరుగా సర్వేలు నిర్వహిస్తున్నాయి. వైసిపి ఈ రకంగా నాలుగు సంస్థలు ప్రస్తుతం సర్వేలు నిర్వహిస్తున్నట్టు అధికారపార్టీలోనే చర్చ సాగుతోంది. ఇక ప్రతిపక్ష టిడిపి కూడా ఇదే బాటలో పయనిస్తోంది. అభ్యర్థుల ఎవరైతే బాగుంటుందన్న అభిప్రాయ సేకరణ కూడా ఆన్‌లైన్ ద్వారా చేపడుతోంది. ఈ రకంగా ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సర్వం సర్వేల మయంగా మారుతోంది. దీని ఆధారంగానే టిక్కెట్లు కేటాయింపులు ఉంటాయన్న ప్రచారం సాగుతుండటంతో సర్వేల్లో తమ పేర్లు వచ్చే విధంగా ప్రయత్నాలను నాయకులు చేసుకుంటున్నారు. కొద్దిమంది నాయకులు తమపైనే సొంత సర్వేలను నిర్వహించుకునే పనిలోనున్నారు. ఇలా అందరూ సర్వేలపై సర్వేలు నిర్వహించుకుని ప్రజాభిప్రాయ సేకరణపైనే ఆధారపడటం చర్చనీయాంశంగానూ మారుతోంది. '

అధికారులను లోపల ఉంచి కార్యాలయానికి తాళం వేస్తున్న రైతులు

విద్యుత్ సమస్యలపై

ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ కార్యాలయానికి తాళం

అధికారులను లోపల ఉంచి నిరసన తెలిపిన రైతులు

ప్రజాశక్తి-కనగానపల్లి

మండల పరిధిలోని దాదులూరు పంచాయతీ పరిధిలోని రైతులు బుధవారం మామిళ్లపల్లిలో ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. అధికారులను కార్యాలయంలోపలే ఉంచి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా దాదులూరు పంచాయతీ రైతులు మాట్లాడుతూ తమ వ్యవసాయ పంపు సెట్లకు సరఫరా అయ్యే విద్యుత్‌లో వోల్టేజ్ కారణంగా 15 రోజుల్లో 30 వ్యవసాయ పంపు సెట్లు కాలిపోయాని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యలు పలుమార్లు అధికారులు దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా తమ పంటలు ఎండి పోవడంతో పాటు మోటార్లు కాలిపోయి నష్టపోతున్నట్లు చెప్పారు. సమస్యలను పాలకులు, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. వరి పైరు నాటే సమయంలో రోజుకు ఒక గంట కూడా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం లేదని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తాము విద్యుత్ కార్యాలయానికి తాళం వేశామని రైతులు చెప్పారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి తమకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు ప్రభాకర్, కేశవ, నరసింహులు, చంద్ర, మల్లి, లక్ష్మీపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

గృహ నిర్మాణాల్లో లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

గృహ నిర్మాణంలో కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు, ప్రత్యేక అధికారి వెంకటరామిరెడ్డి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఉన్నత అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి వెంకటరామిరెడ్డి, జిల్లా హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10 వేల ఇళ్లు పూర్తి కావాలని ముఖ్యమంత్రి గత ఏడాది ఆదేశించారన్నారు. 11 వేలకు పైగా ఇళ్లు పూర్తిచేసి 100 శాతం పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారన్నారు. ఈ ఏడాది 15,451 ఇళ్ల నిర్మానం లక్ష్యంగా కేటాయించగా 92 శాతం పూర్తి చేశామన్నారు. రాష్ట్రంలోనే గృహ నిర్మాణాల్లో జిల్లా ముందంజలో ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణం సకాలంలో నాణ్యత తో పూర్తిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ఈ తొమ్మిది రోజుల్లో లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు.1348 గృహాలు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని వాటి పురోగతికి అధికారులు కష్టపడి పని చేయాలన్నారు. గోరంట్ల మండలం మల్లపల్లిలోని జగనన్న కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని పీడీని కలెక్టర్ ఆదేశించారు. ఆ కాలనీకి ప్రత్యేక డిఇని నియమించి త్వరగతిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, ద్వామా పీడీ రామాంజనేయులు, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలెందుకు..?

అధికారులను నిలదీసిన సర్పంచి

ప్రజాశక్తి-హిందూపురం

మండల స్థాయి పాలక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆరు సమావేశాలు జరిగాయనిమొదటి సమావేశం నుంచి సభ దృష్టికి తీసుకోస్తున్న సమస్యలను ఇప్పటికి పరిష్కరించలేదని ఇలాంటప్పుడు సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారని పూలకుంట సర్పంచ్ మంజూనాథ్ అధికారులను నిలదీశారు. ఎంపిపి రత్నమ్మ అధ్యక్షత మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎంపిటిసి కృష్ణవేణి చౌళూరు పంచాయతీ పరిధిలోనిపరదిలో వెంకటాపురం గ్రామంలో నేటికి పౌరసరఫరాల శాఖ నుంచి అందే నిత్యావసర సరకులు అందలేదన్నారు. నెలలో పక్షం రోజులు గడిచినప్పటికి సరుకులు ఇవ్వక పోతే పేదల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ శాఖ ఎఇ తన శాఖకు సంబందించిన వివరాలను వెల్లడిస్తున్న సమయంలో ఒక్క సారిగా సర్పంచులు అందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచు మంజూనాథ్ మాట్లాడుతు పూలకుంట పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గడచిన ప్రతి సమావేశంలోను అధికారులకు సమస్యను వివరిస్తున్న ఇప్పటికి సమస్య పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ నరేంద్ర కుమార్ మాట్లాడుతు అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ నాగభూషణం, వైస్ ఎంపిపిలు, మండల స్థాయి అధికారులు సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచి మంజునాథ్

ఆకమణ పేరుతో భవనం ముందు ఉన్న రేకుల తొలగింపు

అభివృద్ధి పేరుతో

ప్రజాధనం వృథా

అన్నీ తానై వ్యహరిస్తున్న వార్డు ప్రజాప్రతినిధి భర్త

పాలకుల ఒత్తిడికి తలొగ్గిన అధికారులు

అవినీతిపై కౌన్సిలర్లు ఆగ్రహం

హిందూపురం పురపాలక సంఘ ఆధీనంలో ఉన్నా కూరగాయాల మార్కెట్ నాడు శిథిలం పేరుతో అప్పటి పాలకులు తొలగించారు. అయితే ఇప్పటి పాలకులకు, అధికారులకు అది కల్పవృక్షంగా మారింది. మార్కెట్ నిర్మాణం పూర్తి అయింది. అయితే దాని అభివృద్ధి కోసం కోట్లాది రూపాయాల ప్రజా ధనాన్ని అందరు కలిసి ఆవిరి చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు బస్టాండ్ ఆవరణంలో ఉన్న వాణిజ్య భవనాల వారు ఎండ తగలకుండా వేసుకున్న సన్‌సైడ్ రేకులను ఆక్రమణల పేరుతో తొలగించి, తిరిగి వాటిని వేయడానికి లక్షల రూపాయలను మున్సిపల్ శాఖ వారు వెచ్చిస్తున్నారు.

ప్రజాశక్తి-హిందూపురం

గత ప్రభుత్వం రూ.23కోట్లతో నూతన మార్కెట్ నిర్మాణం చేపట్టింది. ఆ సమయంలో పనులు పూర్తి స్థాయిలో కాక పోయినా ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే బాలకృష్ణ దీనిని హడావుడిగా ప్రారంభించారు. 2019 ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో మార్కెట్ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయి. దీంతో మార్కెట్ వ్యాపారులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. చివరికి మార్కెట్ స్థలంలో తొలుత వాణిజ్య సముదాయ భవనాల పనులను పూర్తి చేసి, బహిరంగ వేలం పాట నిర్వహించి గదులను కేటాయించారు. అనంతరం మార్కెట్ గదులకు వేలం పాట నిర్వహించారు. ఆ సమయంలో కూరగాయల వ్యాపారులు సిండికేట్‌గా మారి గదులను కైవసం చేసుకున్నారు. అయితే హోల్‌సేల్ వ్యాపారులకు మార్కెట్ ఆవరణంలో స్థలాన్ని ఆ సమయంలో కేటాయించలేదు. మార్కెట్ ఆవరణంలో స్థలాన్ని కేటాయించాలని హోల్ సేల్ వ్యాపారులు మున్సిపల్ అధికారులకు, పాలకులకు కోరారు. మార్కెట్ పక్కన ఉన్న బస్టాండ్‌లో ఆక్రమణకు గురైన స్థలాన్ని మున్సిపల్ శాఖ స్వాధీనం చేసుకుని హోల్‌సేల్ వ్యాపారులకు కేటాయిండానికి అవసరమైన చర్యలు తీసుకుంది. మార్కెట్ గదులను కేటాయించి, స్థలాలను ఎలా కేటాయిస్తారని పాలకవర్గం ప్రశ్నించింది. ఈనేపథ్యంలో మున్సిపల్ పాలక వర్గంలో ఓ ప్రజాప్రతినిధి భర్త కీలకంగా వ్యహరించి, మార్కెట్ వ్యాపారులతో పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడి, పాలక వర్గానికి, అధికారులకు ముడుపులు అందించడంతో స్థలాలను కేటాయించారు. అదే స్థలంలో మరిన్ని ముడుపులు తీసుకుని షెడ్ల నిర్మాణాలను చేయించడానికి మున్సిపల్ సాధారణ నిధుల నుంచి దాదాపు రూ.30లక్షలు వెచ్చించడంతో పాటు మార్కెట్‌లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం మరో రూ.3లక్షలు కేటాయించారు. ఇది చాలదన్నట్లు గత నెల బస్టాండ్ ఆవరణంలో మున్సిపల్ వాణిజ్య భవనాలను అద్దెకు తీసుకున్న వారు ఆక్రమణకు పాల్పడ్డరని అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఇది జరగక ముందు ఓ ప్రజా ప్రతినిధి భర్త వాణిజ్య భవన యజమానులను డబ్బులు డిమాండ్‌చేశారని వారు ఇవ్వక పోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆక్రమణల పేరుతో వాణిజ్యసముదాయాల ముందు ఉన్న రేకులను తొలగించారని అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. ఈ రేకులను గత నెల తొలగించి, ఈ నెల అదే వాణిజ్య భవనాల ముందు రేకులతో షెడ్ల నిర్మాణానికి మున్సిపల్ నిధులు మంజూరు చేయించుకున్నారు. రూ. 30లక్షలు కేటాయించి పనులను ప్రారంభించారు. గదుల యజమానులు తనకు డబ్బులు అడిగితే ఇవ్వలేదన్న కారణంతో ఆ ప్రజా ప్రతినిధి ఈ తతంగానికి తెరతీశారన్న ఆరోపణలు వినపించాయి. ఈ రెండు పనులను తాను చెప్పిన గుత్తేదారులకు కేటాయించాలని అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చినల్లు సమాచారం. ఎలాగైన పనులు తాను చెప్పిన గుత్తేదారులకే కేటాయిస్తారని, బినామి పేరుతో పనులు తానే చేయాలని ముందే నిర్మాణాలకు అవసరమైన ఐరన్ ఇతర సామాగ్రిని మార్కెట్‌లో నిల్వ చేశాడు. అయితే అధికారులు నిబంధనల మేరకు తాము పనులు కేటాయిస్తామని చెప్పడంతో ఆ ప్రజాప్రతినిధి భర్త పనులు అడ్డుకోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగి పోయినాయి. ఇది ఇలా ఉండగా మార్కెట్ పేరుతో మున్సిపల్ సాధారణ నిధులన్నీ వృథా చేస్తున్నారని కొంత మంది కౌన్సిలర్లు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఏకంగా కార్యాలయానికే వెళ్లి నిధులు ఎలా కేటాయిస్తారని ఇంజనీర్లపై గొడవలకు దిగుతున్నారు. మొత్తానికి మార్కెట్ నిర్మాణం నుంచి గదుల కేటాయింపు వరకు అధికారులు, పాలకులు, మార్కెట్ వ్యాపారులు కలిసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకుని, ఒక ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేయిస్తే పెద్ద అవినీతి బయటపడే ఆవకాశం ఉంది.

బస్టాండ్‌లో భవనాల ముందు ఆగిన పనులు

పనుల కేటాయింపునకు ముందే ప్రజాప్రతినిధి భర్త మార్కెట్‌లో భద్ర పరచిన ఐరన్

సర్పంచి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

హిందూపురం :

హిందూపురం రూరల్ మండలం చెలివెందుల పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికార వైసిపి బలపర్చిన అభ్యర్థి ఉపేంద్ర రెడ్డికు మద్దతుగా ఆ గ్రామంలో వైసిపి నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. వైసిపి సమన్వయ కర్త దీప భర్త వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ రామచంద్ర, వైస్ ఎంపీపీ రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత్ రెడ్డి, కొల్లకుంట ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన

ప్రజాశక్తి-హిందూపురం

ఈ నెల 21 నుంచి స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నియోజక వర్గంలో పర్యటిస్తున్నట్లు టిడిపి సమన్వయ కర్త శ్రీనివాస్ రావు బుధవారం తెలిపారు. 21, 22న రెండు రోజుల పాటు చిలమత్తూరు మండల టిడిపి నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. 23న హిందూపురం పట్టణంలోని నూతన మార్కెట్ ఆవరణంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తారన్నారు. అదే రోజు సాయంత్రం రహమత్‌పురంలో ఉన్నా కెజిబివి పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ హీటర్ ప్రారంభించి, విద్యార్థుల సౌకర్యార్థం 5 కంప్యూటర్లు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం నాయకులతో సమావేశం నిర్వహించి పార్టీ అభివృద్ధిపై చర్చిస్తారన్నారు.

ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తి విస్మరించిందని టిడిపి సమన్వయ కర్త శ్రీనివాస్ రావు విమర్శించారు. వార్డుల పర్యటనలో బాగంగా బుధవారం పట్టణంలోని 27వ వార్డు అంబేద్కర్ నగర్‌లో పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, కౌన్సిలర్ రాఘవేంద్రలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శశికళ, నాయకులు జయసింహా, 28 వార్డ్ ఇన్‌ఛార్జి మోద శివకుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మంగేష్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు హిదాయత్, 27 వార్డు నాయకులు గణేష్, రవి, నాగార్జున, పాండు, రమేష్, గోపీ, అశోక్, గంగయ్య, రామాంజి, మూర్తి, లక్ష్మి నరసప్ప, సురేష్, బాబు ధర్మా తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడికి చేయూత

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని లక్ష్మీపురం నివాసం ఉంటున్న బాలాజీ తన కుటుంబ పోషణ కోసం రైల్వే స్టేషన్‌లో చిప్స్ పాకెట్టు అమ్మి వచ్చిన ఆదాయంతో జీవనం చేస్తున్నారు. గత సంవత్సరం రైల్వే స్టేషన్‌లో చిప్స్ పాకెట్లు అమ్ముతున్న సమయంలో ప్రమాదవాశాత్తు జారిపడి ఎడమ చేయి, కాలు పోగొట్టుకుని వికలాంగుడిగా మారాడు. దీంతో బాలాజీ అప్పటి నుంచి మంచానికి పరమితమయ్యాడు. తన కాలకృత్యాలను తీర్చుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయం గమనించిన సహస్ర ప్రణామం అనాధాశ్రమం నిర్వాహకులు ఆదిత్య, శివకుమార్, చంద్రాయుడు, నరసింహులు కలిసి బాలాజీకి తమ వంతు సాయం చేయాలని నిర్ణయించారు. వారందరు కలిసి బుధవారం నివాసానికి వెళ్లి మూడు చక్రాల సైకిల్‌తో పాటు వాకర్, మూత్ర విసర్జన కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బాలాజీకి వికలాంగ ఫించన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

బాలాజీకి వీల్‌ఛైర్ అందజేస్తున్న దృశ్యం

విద్యుత్ ఉద్యోగుల వేతన ఒప్పందాన్ని వ్యతిరేకిద్దాం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులంతా ఏకమై వేతన ఒప్పందాన్ని వ్యతిరేకిద్దామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ నెల 9వ తేదీ రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో పవర్ జెఎసి నాయక త్వం చేసిన విద్యుత్ వేతన ఒప్పందాన్ని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. విద్యుత్ ఉద్యోగులు, ఇంజినీర్లు, కాంట్రాక్ట్ కార్మికులంతా ఒకే వేదిక పైకి వచ్చి న్యాయమైన వేతన ఒప్పందాన్ని సాధించటానికి అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలన్నారు. ఈ మేరకు బుధవారం విద్యుత్ సబ్ సెంటర్, గోకులం, ఫైర్ ఆఫీస్, పెడపల్లి, పట్నం మండలంలోని జానకంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఉద్యోగ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవర్ జెఎసి 17 నెలలుగా విద్యుత్ ఉద్యోగులు, ఇంజినీర్లు, కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లలో ఏ ఒక్క దానిని పరిష్కరించలేదన్నారు. ఈ నేపథ్యంలో స్ట్రగుల్ కమిటీ ఏర్పడి పోరాటానికి సిద్ధపడిందన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ ప్రభుత్వం అమలు చెయలేదని మండిపడ్డారు. విద్యుత్ సంస్థ ద్వారా వేతనాలు నేరుగా చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, 2022 పిఆర్సి ప్రకారం వేతనాలు చెల్లించకపోవటం దారుణమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించడానికి ఇష్టంలేని పవర్ జెఎసికి ఒప్పందం చెయ్యడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. నష్టాల సాకుతో వేతన ఒప్పందంలో కార్మికులకు అన్యాయం చేయటం సరికాద న్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పైపల్లి గంగాధర్, బాలసిద్ధయ్య, రాము, విద్యుత్ ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

టిడిపి వార్డు మెంబర్ల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గోరంట్ల

గోరంట్ల మేజర్ గ్రామపంచాయతీ 18వ వార్డుకు జరుగుతున్న ఉపఎన్నికలో టిడిపి మద్దతుదారుడు శ్రీకాంత్ తరఫున బుధవారం మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి సింగిరెడ్డిపల్లి గ్రామంలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. టిడిపి మద్దతుతో పోటీ చేస్తున్న శ్రీకాంత్‌కు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను, టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, హిందూపురం పార్లమెంటు కార్యదర్శి దేవా నరసింహప్ప, అశ్వర్థరెడ్డి, శ్రీనివాసులు, వేణు, జయరాం, ప్రభాకర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : అగలి పంచాయతీ వార్డు మెంబర్ ఉప ఎన్నికలో టిడిపి బలపరిచిన అభ్యర్థి నరసింహమూర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలోనే అభివృద్ధి సాధ్యమని, నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్ కుమారస్వామి, జడ్పిటిసి ఉమేష్, శివకుమార్, శ్రీనివాస్, మంజునాథ్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గుండుమల సమక్షంలో వైసిపి నుంచి వెల్డింగ్ హనుమంతు టిడిపిలో చేరారు. అలాగే అమరాపురం మండలంలోని నిద్రగట్ట పంచాయతీలో 4వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెంచమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, నరసింహమూర్తి, రామిరెడ్డి, కృష్ణమూర్తి, మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : రొద్దం పంచాయతీలోని 3వ వార్డు మెంబర్ స్థానానికి టిడిపి మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థి ఈశ్వరయ్య తరఫున ఆ వార్డులో టిడిపి మండల నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా గౌను గుర్తుకు ఓటు వేయా లని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, అశ్వర్థనారాయణ, చంద్ర, వెంకట కృష్ణ, చంద్రశేఖర్‌నాయుడు, నాగరాజు, నారాయణ, అంజనరెడ్డి, మౌలాలి, నల్ల అంజప్ప, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

సింగిరెడ్డిపల్లిలో వార్డు మెంబర్ అభ్యర్థి తరఫున ప్రచారంలో పాల్గొన్న పార్థసారథి

టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవం

కదిరి టౌన్ : నల్లచెరువు మండల పరిధిలోని పి.కొత్తపల్లి పంచాయతీ 10వ వార్డు ఉపఎన్నికలో టిడిపి బలపరిచిన అభ్యర్థి వాసుదేవ, మద్దిమడుగు పంచాయతీలో 3వ వార్డుకు బలపరిచిన పుంగనూరు లక్ష్మీదేవమ్మ ఏకగ్రీవం అయ్యారు. ఈ మేరకు బుధవారం వారు పట్టణంలోని కందికుంట నివాసంలో మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట మద్దతుతో ఏకగ్రీవం అయ్యామన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కందికుంట గెలుపునకు శాయశక్తులా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బాబ్‌జాన్, నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్, మద్దిమడుగు సర్పంచి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గుమ్మనూరు జయరాం, ఎస్పీ మాధవరెడ్డి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న సిఐ సుబ్రహ్మణ్యం, ఎఎస్ఐ కేతన్న

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణ ప్రజలు, రాజకీయ నాయకుల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుని ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నందుకు ధర్మవరం 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్.సుబ్రహ్మణ్యం, ఎఎస్ఐ కేతన్న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం, ఎస్పీ మాధవరెడ్డి, ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అవార్డు గ్రహీతలకు [illegible], ప్రముఖులు, నాయకులు, శుభాకాంక్షలు తెలిపారు.

పెనుకొండ : జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న డిఎస్పి హుస్సేన్ పీరాను బుధవారం పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో షా సోషియల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, [illegible] రవూఫ్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు కె.సిరాజుద్దీన్, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రామాంజనేయులు, సోమందేపల్లి సూరి, నరసింహులు సుధాకర్, రవి, మూర్తి పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : జిల్లా ఉత్తమ అవార్డు పొందిన డిఇఒ కార్యాలయం సూపరింటెండెంట్ పురుషోత్తం ప్రసాద్‌ను స్థానిక గ్రీన్ భారత్ జిల్లా కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు శంకరనారాయణ ఆధ్వర్యంలో దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు పొందారు. అలాగే ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఇఒ ప్రసాద్, గ్రీన్ భారత్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకటరత్నం, ఉమెన్ వెల్ఫేర్ డైరెక్టర్ సుగుణ, అగ్రికల్చర్ డైరెక్టర్ రాజగోపాల్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైన తహశీల్దార్ రామాంజనేయరెడ్డి మంగళవారం పుట్టపర్తిలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ అరుణ్‌బాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. తహశీల్దార్‌కు అవార్డు రావడం పట్ల డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, వీఆర్వోలు వేణు, శ్రీనివాసులు, చెన్నయ్య, నారాయణప్ప, కాటమయ్య, ఓబులేసు హర్షం వ్యక్తం చేశారు.

అందరి సహకారంతోనే అవార్డు : హౌసింగ్ ఎఇ బాలాజీ

అందరి సహాయ సహకారాలతోనే ఉత్తమ ప్రతిభా అవార్డు, ప్రశంసాపత్రం దక్కిందని హౌసింగ్ ఎఇ బాలాజీ పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ పేదలు, అర్హులకు ఇంటి పట్టాలు పంపిణీ ప్రక్రియకు ఓ వరం అన్నారు. హౌసింగ్ నిర్మాణంలో పట్టణంలోని సచివాలయ సిబ్బంది, హౌసింగ్ కార్యాలయ సిబ్బంది తనకు నిత్యం సహకరించడం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పుట్టపర్తిలో మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ అరుణ్‌బాబు నుంచి అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం హౌసింగ్ ఇఇ శంకర్‌లాల్, కార్యాలయ సిబ్బంది బాలాజీకి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి జయరాం నుంచి అవార్డు అందుకుంటున్న హౌసింగ్ ఎఇ బాలాజీ

నేరాలు ఘోరాలు

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

మడకశిర : మండల పరిధిలోని నీలకంఠాపురం సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై బుధవారం పోలీసులు దాడి చేసి 8 మంది జూదరులను అరెస్టు చేసి వారి నుంచి 8 బైక్‌లు, 6 మొబైల్ ఫోన్లు, రూ. 28,290 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదని చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా ప్రతిరోజూ పోలీస్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

పగడాలవారిపల్లిలో చోరీ

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని పగడాలవారిపల్లిలో మాజీ ఎంపిటిసి సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. కుటుంబ సభ్యులు పొలం వద్దకు కాపలాగా వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి అర్ధరాత్రి తలుపు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. అలాగే బీరువా పగలగొట్టి 30 తులాల బంగారం, రూ. పది లక్షల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిఐ రాజేంద్రయాదవ్, ఎస్ఐ గోపి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ముదిగుబ్బ : మండల పరిధిలోని జొన్నలకొత్తపల్లి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వలిమి చెర్లోపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ తలకు గాయమైనట్లు పోలీసులు తెలిపారు. గంగాధర్ ద్విచక్ర వాహనంలో అనంతపురం వెళ్తుండగా జొన్నల కొత్తపల్లి సమీపంలో మరో వాహనాన్ని ఓవర్ టాక్ చేసే ప్రయత్నంలో అనంతపురం నుంచి కదిరి వైపు వస్తున్న కారును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో గంగాధర్ తలకు గాయమైంది. విషయం తెలుసుకున్న పోలీసులు నారాయణస్వామి, చలపతి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి 108 వాహనం ద్వారా గంగాధర్‌ను బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు.

గుండెపోటుతో టిడిపి సీనియర్ నాయకుడు మృతి

ముదిగుబ్బ : ముదిగుబ్బలోని పాతూరుకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కోట్ల రమణ(56) బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన టిడిపిలో 25 ఏళ్లుగా క్రియాశీలకంగా పని చేశారు. ఈయన అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం గెరంబావి సమీపంలో జరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

టిడిపి నాయకుడి మృతికి 'పల్లె' నివాళి

కొత్తచెరువు : స్థానిక బిసి కాలనీకి చెందిన టిడిపి నాయకుడు నేల కోటి కిష్టప్ప(55) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతి నిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, బోయ రాజు, పెద్దన్న, సైకిల్ షాపు బాబా షర్ఫుద్దీన్, సురేష్‌పాల్గొన్నారు.

మాజీ సర్పంచి మృతికి బికె సంతాపం

గోరంట్ల రూరల్ : మండలం టిడిపి సీనియర్ నాయకులు, గౌనివారిపల్లి పంచాయతీ మాజీ సర్పంచి సీనంపల్లి వడ్డే నారాయణప్ప బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి ఆయన ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, ఉత్తమ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, వెంకట రంగారెడ్డి, బాలకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొద్దం : ఇటీవల కర్నాటకలోని పావగడ తాలూకాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలను బుధవారం జిల్లా టిడిపి అధ్యక్షులు బికె పార్థసారథి పరామర్శించారు. అలాగే ఇదే ప్రమాదంలో గాయపడి కోలుకుం టున్న మరో విద్యార్థి కుటుంబాన్ని కలిసి భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ నరహరి, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, నియోజకవర్గ అధ్యక్షులు చిన్నప్పయ్య, అశ్వత్తనారాయణ, మురళి, కర్రెన్న, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో రామేశ్వరానందస్వామీజీ మృతి

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాళి

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండల పరిధిలోని సంగమేశ్వరం క్షేత్రం అభివృద్ధికి పాటుపడిన రామేశ్వరానందస్వామీజీ(85) అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. నెల్లూరు జిల్లాకు చెందిన జయరామిరెడ్డిస్వామి (రామేశ్వరం దస్వామీజీ) 50 ఏళ్లకు పైగా మండలంలోని అప్పరాచెరువు సమీపంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సంగమేశ్వర క్షేత్రంలో విడిది చేసి అక్కడే వెంకటేశ్వరస్వామి, షిరిడీ సాయి, తదితర ఆలయాలు నిర్మించి క్షేత్రం అభివృద్ధికి పాటుపడ్డారు. వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతుండగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తుండగా మంగళవారం రాత్రి మృతి చెందారు. సంగమేశ్వర క్షేత్రంలో ఆయనే స్వయంగా ముందస్తుగా నిర్మించుకున్న సమాధిలో అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి క్షేత్రానికి విచ్చేసి స్వామీజీ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపిపి బగ్గిరి త్రివేణిరెడ్డి, మండల కన్వీనర్ భయపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గజ్జల వెంగలరెడ్డి, సచివాలయ కన్వీనర్ జయరామిరెడ్డి, అప్పరా చెరువు, సంగాల సర్పంచులు శారద, రాజశేఖర్ రెడ్డి, చెన్నరాయపట్నం లింగమయ్య, భాస్కర్‌రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

స్వామీజీ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వైసిపి నాలుగేళ్ల పాలనలో ప్రజలపై దౌర్జన్యాలు, దాడులు, అరాచకాలు పెరిగిపోయాయే తప్పా అభివృద్ధి మచ్చుకైనా కనిపించదని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విమర్శించారు. పట్టణంలోని 33వ వార్డులో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలూ కుదేలయ్యాయని, ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరంలో ప్రతి రోజూ గుడ్ మార్నింగ్ చేస్తున్నామని చెబుతుంటారే కానీ సమస్యలు మాత్రం ఎక్కడికక్కడే ఉంటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గోసల శ్రీరాములు, నాగేంద్రగౌడ్, దుర్గాప్రసాద్, సాయి, గంగాధర్, మహేంద్ర, రమణ, హరి, బాబ్‌జాన్, కల్యాణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

పరిటాల శ్రీరామ్‌ను గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టు, అనంతపురం.
A.S.NO:41/2022.
Between:
యమ్.రామలక్ష్మమ్మ ...అప్పిలెంట్
-వర్సెస్-
కె.ఎన్.మల్లికార్జున మరియు ఇతరులు ...ప్రతివాదులు
R4:N.శంకర్ S/o N.గంగులప్ప D.No:8/233-A, సత్యసాయి నగర్ కునుతూరు గ్రామం, ధర్మవరం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
R8:M.నరసింహమూర్తి S/o రామచంద్రప్ప, సిద్దయ్య గుట్ట వీధి, ధర్మవరం టౌన్, శ్రీ సత్యసాయి జిల్లా.
R10:S.సారథి W/o S.ఫక్రుద్దీన్ సాహెబ్, వీవర్, ధర్మవరం టౌన్, శ్రీ సత్యసాయి జిల్లా.
R12:G.తిరుమలదాసు S/o రంగనాయకులు, వీవర్, ధర్మవరం టౌన్, శ్రీ సత్యసాయి జిల్లా.
పై అప్పీల్‌లోని రెస్పాండెంట్స్ నెం:4,8,10 మరియు 12 కోర్టులో హాజరు నిమిత్తం 24/08/2023వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవెను. అట్లు హాజరు కాని యెడల అప్పీలు మీ పరోక్షముగా తీర్మానించెదరు.
(By Order of The Court)
K.L.N.Prasad
Advocate, Ananthapuramu.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో, అనంతపురం.
O.S.NO:82/2010.
Between:
శ్రీమతి సి.తిరుపాలమ్మ ...వాది
-వర్సెస్-
చాకలి ప్రసాద్ మరియు ఇతరులు ...ప్రతివాదులు
D23:C.నాగలక్ష్మి W/o Late సుబ్బరాయుడు, కక్కలపల్లి గ్రామం, అనంతపురం మండలం మరియు జిల్లా.
D24:C.నాగవేణి W/o Late గోపాల్, మామిళ్లపల్లి గ్రామం, కనగానపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
D25:C.రాజేష్ S/o Late గోపాల్, మామిళ్ళపల్లి గ్రామం, కనగానపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
D26:C.కొండమీద రాయుడు అలియాస్ కొండప్ప S/o చిన్న నారప్ప, మామిళ్ళపల్లి గ్రామం, కనగానపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
పై దావాలోని 23 to 26 ప్రతివాదులు కోర్టులో హాజరు నిమిత్తం 25/08/2023వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల దావా మీ పరోక్షముగా తీర్మానించెదరు.
(By Order of The Court)
K.L.N.Prasad
Advocate, Ananthapuramu.

In the court of the MACT IVth Addl.District Judge : Ananthapuramu
M.V.O.P.No:59/2022
Between:
Araveti Lakshmi Devi and another ...petitioners
And
T.Narasamma and others ...Respondents
Notice to Respondant No:3
R3:Mr.Ashok S/o Not Known Rider/Driver of the Crime Honda Dio Motor Cycle R/at Ananthapuramu Town Now R/at Byrapuram Village, Kothacheruvu Mandal, Sri Sathya Sai Dist.
ఇందుమూలముగా 3వ ప్రతివాదికి తెలియజేయడమేమనగా వాదులు మీపై నష్టపరిహారము కోరుతూ పై కోర్టు నందు దావా దాఖలు చేసి ఉండగ కోర్టు వారు మీ హాజరకు గాను ఈ కేసును 2023 ఆగస్టు 25వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10:30 గంIIలకు పై కోర్టు ఎదుట స్వతహాగ గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు దాఖలు చేసుకోని యెడల మీ పరోక్షమున కేసును తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
కె.వెంకటరమణ, పి.సురేష్ నాయుడు,
అడ్వకేట్స్, అనంతపురం. సెల్:9502817580

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే దాడి చేస్తారా?

పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఇంటి మీద పడి దాడి చేస్తారా అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన బుధవారం పట్టణంలోని గీతానగర్‌లో నివాసం ఉంటున్న టిడిపి నేత బాబ్జి ఇంటికెళ్లి పరామర్శించి జరిగిన సంఘటన గురించి ఆరా తీశారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారంటూ వైసిపి గూండాలు బాబ్జి ఇంటిపై రాళ్లు, కర్రలతో దాడి చేయడం, మహిళపై దాడికి యత్నించడం ఏంటని ప్రశ్నించారు. బాధితులు స్టేషన్‌కు వెళ్లగా పోలీసులు ఫిర్యాదు తీసుకోకుండా రాత్రి 2 గంటల వరకూ అక్కడే కుర్చోబెట్టారని ఆరోపించారు. పోలీసులే మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడితే బాధితులు ఎవరి దగ్గరకు వెళ్లాలని ప్రశ్నించారు. తమకు వ్యతిరేకంగా అభ్యంతరకర రీతిలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటారా అని పోలీసులను ప్రశ్నించారు. దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు.

టిడిపి నేత బాబ్జిని పరామర్శిస్తున్న పరిటాల శ్రీరామ్

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి టిడిపి కృషి

ప్రజాశక్తి-మడకశిర

బడుగు, బలహీన వర్గాల కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించడమే టిడిపి అధినేత చంద్రబాబు ధ్యేయమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవిందపురం గ్రామంలో బుధవారం మండల నాయకులు, తెలుగు మహిళలు ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఇప్పుడు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, మహాశక్తి పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి పాలనలో వైఫల్యాలను, మహిళలకు జరుగుతున్న వేధింపులను తెలియజేస్తూ జగన్ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగయ్యగౌడ్, నాగరాజు, నరేష్ కన్నా, మహలింగప్ప, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను ఇంటింటికీ తెలియజేస్తున్న టిడిపి నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కొత్తచెరువు

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ విమర్శించారు. టిడిపి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోరని లింగారెడ్డిపల్లి గ్రామంలో మినీ మేనిఫెస్టో, మహాశక్తి కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, తిరిగి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. నిత్యావసర సరుకులు, విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైనందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే ఒక్కో రైతుకు ఏడాదికి రూ. 20వేలు అందిస్తామన్నారు. అలాగే మహాశక్తి పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు నాగేందర్ ప్రసాద్, డిపో భాస్కర్, బోయ రాజు, సైకిల్ షాపు బాబా షర్ఫుద్దీన్, కేశప్ప, శివ, ప్రభాకర్, సప్లయర్స్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న సామకోటి, తదితరులు

పంట నమోదు చేస్తున్న ఎఒ వీరనరేష్, తదితరులు

రైతులు పంట నమోదు చేయించండి

ప్రజాశక్తి-గుడిబండ

2023 ఖరీఫ్ సీజన్‌లో మండల వ్యాప్తంగా వివిధ పంటలు సాగు చేసిన రైతులు స్థానిక రైతు భరోసా భరోసా కేంద్రాల్లో పంటలను నమోదు చేయించుకోవాలని ఎఒ వీర నరేష్ సూచించారు. మండల పరిధిలోని రాళ్లపల్లి, గుణేమోరుబాగల్, ముత్తుకూరు పంచాయతీ పరిధిలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంట పొలాల్లో బుధవారం పంట నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో సాగు చేసిన వివిధ పంటలను రైతులు పంట నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు సాగు చేసిన పంటను సర్వే నంబర్ల వారీగా రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే పథకాలు వర్తిస్తాయని ఆయన రైతులకు వివరించారు. ఎఒ వెంట ఆర్‌బికె సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఎస్ఐలకు సిఐలుగా పదోన్నతి

బత్తలపల్లి : 2009 బ్యాచ్‌కి చెందిన 41 మంది ఎస్ఐలకు సిఐ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్)లుగా పదోన్నతి కల్పిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జిఒ విడుదల చేసింది. ఈ జాబితాలో బత్తలపల్లి ఎస్ఐ టివి శ్రీహర్ష ఉన్నారు. పదోన్నతి పొందినవారు కర్నూలు డిఐజి వద్ద రిపోర్టు చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కడప జిల్లాకు చెందిన శ్రీహర్ష 2009లో శిక్షణ పూర్తి చేసుకొని ప్రప్రథమంగా బుక్కరాయసముద్రం స్టేషన్‌లో ఎస్ఐగా పోస్టింగ్ చేపట్టారు. ఆ తర్వాత పుట్లూరు, గార్లదిన్నె, పెద్దపప్పూరు, ధర్మవరం టౌన్, తాడిమర్రి, బత్తలపల్లి స్టేషన్లలో పార్టీలకతీ తంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మెప్పు పొందా రు. పదోన్నతి పొందడంతో పలువురు అభినందనలు తెలిపారు.

శ్రీహర్ష

ముదిగుబ్బ : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న హేమంత్ కుమార్ సిఐగా పదోన్నతి పొందారు. చిత్తూరు జిల్లాకు చెందిన ఈయన 2009లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. బత్తలపల్లి, కదిరి, తదితర స్టేషన్లలో పని చేశారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న : పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సర్దార్ గౌతు లచ్చన్న నిలిచారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం గౌడ సంఘం నాయకులు గౌతు లచ్చన్న జయంతి సభ నిర్వహించగా, పల్లె లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ లచ్చన్న జీవితమంతా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం పల్లె మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఈడిగ సాధికారిక కన్వీనర్ నీళ్ల రమణగౌడ్, చిన్నప్పయ్య, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మాల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి : డిఆర్ఒ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

తప్పులు లేనిఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య కోరారు. డిఆర్ఒ బుధవారం తన ఛాంబర్‌లో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 21వ తేదీ వరకూ ఓటరు వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. బూత స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలిస్తారన్నారు. ఇప్పటివరకు ఓటర్ల జాబితాలో పోలింగ్ కేంద్రాల వారీగా కొత్తగా నమోదైన వారు, చేర్పులు, మార్పులు, తొలగింపుల జాబితాను అన్ని పార్టీల ప్రతినిధులకు ఇస్తామన్నారు. ఇప్పటికే 70 శాతం సర్వే పూర్తయిందన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, కాంగ్రెస్‌పార్టీ నుంచి మనోహర్ నాయుడు, సిపిఎం నుంచి పైపల్లి గంగాధర్, వైసిపి కన్వీనర్ రంగారెడ్డి, సిపిఐ నుంచి ఆంజనేయులు, బిఎస్‌పి నుంచి రాయుడు, జనసేన పార్టీ నుంచి అబ్దుల్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు: యుటిఎఫ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు జరిగి మూడు నెలలు కాకుండానే మళ్లీ పని సర్దుబాటు చేయడం సరికాదని యుటిఎఫ్ జిల్లా శాఖ వ్యతిరేకించింది. ఈ మేరకు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవాధ్యక్షుడు భూతన్న బుధవారం ఓ ప్రకటనలో ఖండించారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు పరిష్కారం కాకుండానే మళ్లీ పని సర్దుబాటు చేయాలన్న ప్రభుత్వ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిఒ-117 వల్ల విద్యాశాఖ గందరగోళానికి గురవుతోందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి సర్దుబాటు అంశాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఉపాధ్యాయుడు బాబు, సీతామహాలక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు, తాహిర్‌వలి, నారాయణస్వామి, మారుతి, ఆడిట్ కన్వీనర్ రామకృష్ణ, రమీజాబి, తదితరులు ఉన్నారు.

కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే వార్డులో ఉంచండి

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరినీ ఒకే బూత్ పరిధిలోకి చేర్చాలని బిఎల్‌ఎలకు తహశీల్దార్ యుగేశ్వరీదేవి సూచించారు. బత్తలపల్లిలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో బిఎల్ఒలు ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లోని ఓటర్ల వివరాలను జాబితాలో సరిచూస్తారన్నారు. అలాగే డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి పేర్లు, వివాహం చేసుకొని వెళ్లిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తారన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. ఒకే ఇంటిలో పది మంది ఓటర్లుంటే పంచాయతీ కార్యదర్శి వారికి అదనంగా డోర్ నెంబర్ కేటాయిస్తారని సూచించారు. ఈ నెల 21వ తేదీకి సర్వే ముగుస్తుందని, కావున బిఎల్ఒలు సర్వేను వేగవంతం చేయాలన్నారు. సర్వేకి రాజకీయ పార్టీలు, ప్రజలకు సహకరించాలని కోరారు. ఆమె వెంట రానాప్రతాప్, నరసింహరాజా, హరిప్రియ, హసీన్, ప్రతాప్, రవికాంత్‌కరెడ్డి, భరద్వాజ ఉన్నారు.

హనుమాన్ దర్శన్‌కు ప్రత్యేక బస్సులు

కదిరి టౌన్ : శ్రావణ మాసంలో హనుమాన్ దర్శన్‌కు కదిరి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బి.మైనుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేమకల్లు, కసాపురం, మురడి పుణ్యక్షేత్రాలను ఒకే రోజున దర్శించుకునేందుకు ఈ నెల 19 నుంచి వచ్చే నెల 9 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. కదిరి డిపో నుంచి పెద్దలకు రూ. 750, పిల్లలకు రూ. 410 ఛార్జి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు కదిరి ఆర్టీసీ బస్టాండు ఫోన్ 99592 25892కి సంప్రదించాలన్నారు.

ధర్మవరం టౌన్ : శ్రావణ మాసంలో ప్రతి మంగళ, శనివారాల్లో ధర్మవరం డిపో నుంచి మురడి, నేమకల్లు, కసాపురానికి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ మోతీలాల్‌నాయక్ తెలిపారు. పెద్దలకు రూ. 600, పిల్లలకు రూ. 300 ఛార్జీ ఉంటుందన్నారు.

నూతనంగా ఎంపికైన యోగా అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు

యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా జి.సోమేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

యోగా అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసినట్లు గాజుల సోమేశ్వరరెడ్డి తెలిపారు. హిందూపురం పట్టణంలోని వివేకానంద యోగా కేంద్ర భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారన్నారు. ధర్మవరం పట్టణానికి చెందిన ఈశ్వరయ్య జాయింట్ సెక్రటరీగా, నరసింహులు, తిరుమలేశు మెంబర్లుగా ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా సోమశ్వరరెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లాలో యోగాసనాలు, యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

18న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ జట్టు ఎంపిక

బుక్కపట్నం : రాష్ట్రస్థాయి సీనియర్ విభాగంలో షూటింగ్ బాల్ జట్టుకు ఎంపిక పోటీలు ఈ నెల 18వ తేదీ నిర్వహిస్తామని జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ శివప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సత్యసాయి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జట్టును ఎంపిక చేస్తామని, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకొని పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 95730 65966 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

ఈ క్రాప్ బుకింగ్, పంట కోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఈ పంట నమోదు, పంట కోత ప్రయోగాలపై వీఆర్వోలు, ఎఇఒ, ఆర్‌బికె సిబ్బందికి ఎఒ, ఎన్‌ఓట శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా విధి విధానాలు అనగా రెవెన్యూ, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్లు జాయింట్‌గా ఈక్రాప్ బుకింగ్ చేయాలని వివరించారు. అలాగే పకడ్బందీగా, పారదర్శకంగా ఈక్రాప్ బుకింగ్, పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎఒ శ్రీలత, విఆర్‌ఓలు సుధాకర్‌రెడ్డి, రమేష్, గంగరత్నమ్మ, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పెనుకొండ ప్రింట్ మీడియా ప్రతినిధులు విద్యార్థి డేనియల్ నాయక్‌కు రూ. 15వేలు అందజేశారు. డేనియల్ నీట్‌లో మంచి మార్కులు సాధించి కర్నూలులోని విశ్వభారతి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. విద్యార్థి తండ్రి రవీందర్‌నాయక్ ప్రయివేట్ డ్రైవర్ కాగా, తల్లి లలిత ఇంటి పనులు చేసుకుంటూ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. డేనియల్‌కు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ప్రింట్ మీడియా ప్రతినిధులు హెచ్‌ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో డేనియల్ కుటుంబానికి రూ. 15వేలు అందజేశారు. ఆర్థిక సాయం చేయదలుచుకున్న వారు 9573773709 నెంబర్‌కు ఫోన్ పే చేయాలన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న పాత్రికేయులు

పేదలను సంపన్నులు చేయడమే టిడిపి ధ్యేయం

జిల్లా టిడిపి అధ్యక్షులు బికె పార్థసారథి

ప్రజాశక్తి-రొద్దం

పేదలను సంపన్నులు చేయడమే టిడిపి అధినేత చంద్రబాబు ధ్యేయమని పార్టీ జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి పేర్కొన్నారు. మండల పరిధిలోని చోలేమర్రి గ్రామంలో బుధవారం టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్థసారథి,

పార్థసారథి దంపతులకు స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

ఆయన భార్య కమలమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయమ్మ, ఉపాధ్యక్షురాలు లీలావతి, ప్రధాన కార్యదర్శి అనురాధ, కార్యదర్శి తులసి ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించారు. అలాగే పార్థసారథి సిఎం జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, నరహరి, సర్పంచి, నాయకులు మారెప్ప, రామకృష్ణ, నల్లూరు ఓబులేసు, హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండల పరిధిలోని టి.సదుం పంచాయతీలో టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి, మినీ మేనిఫెస్టో పథకాలపై ఇంటింటికీ వెళ్లి గోడ పత్రికలు

తనకల్లు మండలంలో మహాశక్తి పథకాలపై ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, జిల్లా బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ సోంపాలెం నాగభూషణం, శంకర్ నాయుడు, మల్లికార్జున, గంగరత్నమ్మ, పీట్ల రమణమ్మ, సుశీలమ్మ, శారదమ్మ, కె.గౌరమ్మ, లక్ష్మీదేవి, మహబూబ్ బాషా, చిన్నప్ప, దస్తగిరి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఇస్మాయిల్, చాంద్‌బాషా, షబ్బీర్ అహ్మద్ ఖాన్, ఓబులేసు, శ్రీరాములు, రమణ, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రాజు, కృష్ణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను కలిసిన మాజీ మంత్రి రఘువీరా

మడకశిర రూరల్ : కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను బుధవారం బెంగళూరులో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో రఘువీరా 25 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించగా 23 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గానికి

కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను కలిసిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి

ఆనుకొని ఉన్న పావగడ, మధుగిరి, కొరటగెర, సిరా, హిరియూరు, చెల్లికెర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో రఘువీరా కృషి ఉందని చెప్పవచ్చు. ఏదేమైనా వీరి కలయిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రఘువీరా వెంట కుమారుడు అమిత్ రఘువీర్ ఉన్నారు.

దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోండి

రొద్దం : దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ తహశీల్దార్ ఖలీల్‌కు వినతి పత్రం అందజేశారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా చిన్నమంతుల గ్రామం ఎంపియుపి పాఠశాలలో ఎంపిటిసి సభ్యుడు తిమ్మయ్యను అవమానపరిచిన పంచాయతీ కార్యదర్శి, హెచ్‌ఎంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై డిటి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, నాయకులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ధర్మవరం టౌన్ : పట్టణంలోని గొల్ల వీధిలో నివాసం ఉంటున్న సునీత(35) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈ విషయాన్ని వాలంటీర్ శ్రీకాంత్ కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత, వార్డు ఇన్‌ఛార్జి తీర్థాల రమణకు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా రూ. 10 వేల సునీత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరత్న, వాలంటీర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

కదిరి టౌన్ : ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోకు శుక్రవారం కదిరి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సెబ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు పట్టణ సిఐ మధు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు శుక్రవారం ఉదయం 9 గంటలకు కదిరి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో రూ. 2వేలు డిపాజిట్ కట్టి వేలంలో పాల్గొనాలన్నారు.

రక్తదానం చేయండి

కదిరి టౌన్ : ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేసి ప్రాణాలు నిలపాలని డాక్టర్ హుస్సేన్, డాక్టర్ మున్వర్ సూచించారు. అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎపి ఎన్జీవో హోంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వైద్యులు హుస్సేన్, మున్వర్, బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి శ్రీవాణి, విశిష్ఠ అతిథి కర్ణాటక రాష్ట్ర యూత్ లీడర్ మంజునాథ రాయల్ మాట్లాడుతూ సినీ నటుడు చిరంజీవి, జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు కడపల సుధాకర్‌రెడ్డి, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్, జయవర్ధన్, హరిబాబు, చక్రి, కార్తీక్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇంటింటా ఓటరు సర్వే : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

నియోజకవర్గంలో ఇంటింటా ఓటరు సర్వేలో బిఎల్‌ఒలు పారదర్శకంగా విధులు నిర్వర్తించేలా చర్యలు చేపడుతున్నామని ఆర్డిఓ తిప్పేనాయక్ తెలిపారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో బుధవారం ఆర్డిఓ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఇంతవరకు ఇంటింటా సర్వేలో వచ్చిన ప్రగతి వివరాలను తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సర్వే 73 శాతం పూర్తయింద న్నారు. కొత్తగా 671 దరఖాస్తులు అందాయన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత బిఎల్‌ఒల వారీగా చేర్పులు, మార్పులు, తొలగింపుల కోసం జాబితాలను అందజేయాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ యుగేశ్వరీదేవి, డిప్యూటీ ఎన్నికల తహశీల్దార్ అనిల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది రాజకుమార్, వైసిపి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహనతో మల్బరీ సాగులో అధిక దిగుబడులు

పరిగి-ప్రజాశక్తి

మాట్లాడుతున్న సిరికల్చర్ శాస్త్రవేత్త సీతారామమ్మ

రైతులు పూర్తిస్థాయి అవగాహనతో మల్బరీ పంట సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ సైంటిస్ట్ సీతారామమ్మ సూచించారు. స్థానిక ఆర్‌బికెలో బుధవారం ఎపి పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా వైఎస్ఆర్ పెట్టుబడి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె రైతులకు మల్బరీ సాగు, తెగుళ్ల నివారణ జాగ్రత్తలు, అధిక దిగుబడి, నాణ్యత పెంపు, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. మల్బరీ సాగుకు రైతులు ముందుగానే మట్టి నమూనాలను పరీక్ష కేంద్రాలకు అందించాలని తద్వారా పంట సాగు ఏ వరకు సాధ్యపడుతుందని అవగాహన వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఓట నంజుండరావు, ఆర్‌బికె అధికారి శోభ, మల్బరీ రైతులు పాల్గొన్నారు.

టిడిపి రాయలసీమ డిక్లరేషన్‌పై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌పై ఆ పార్టీ నాయకులు బుధవారం పట్టణంలోని సత్యమ్మ గుడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు వివిధ దుకాణాలు, జనసమూహం ఉన్నచోట కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను అరికట్టాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, నియోజకవర్గ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్ మాల, ఉపాధ్యక్షులు వైవి మురళి చౌదరి, సుధీర్, సుధాకర్, కృష్ణారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

రొద్దం : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాము వైద్య ఖర్చులకు బుధవారం కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు రూ. 25వేలు అందజేశారు. మండల పరిధిలోని చిన్నకోడిపల్లి గ్రామానికి చెందిన రాము స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం సీఈసీ చదువుతుండేవాడు. ఇటీవల ఇద్దరు స్నేహితులతో కలిసి కర్ణాటకలోని పావగడకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో వారిద్దరు మృతి చెందగా రాము తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు రూ. 25 వేలు సమీకరించి రాము తల్లికి అందజేశారు.

లోక్‌అదాలత్‌పై సమీక్ష

కదిరి అర్బన్ : జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, లోక్ అదాలత్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్, మండల న్యాయ సేవ అధికార సంస్థ, సీనియర్ జడ్జి జయలక్ష్మి, అడిషనల్ జిఎఫ్‌సి ఎం.కుమారి, పి.మీనాక్షి సుందరి తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐలు తమ్మిశెట్టి మధు, సూర్యనారాయణ పాల్గొన్నారు.